జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, ఏప్రిల్ 25, 2024 పేజీలు : 09

## ఓడేడు బ్రిడ్జి కుప్పకూలడంపై ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయి

ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

8లో..



## మెట్ పల్లిలో విచ్చలవిడిగా
# మట్కా జూదం

- రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలు
- పట్టణ శివారు ప్రాంతంలో జోరుగా కొనసాగుతున్న జూదం దందా
- మట్కా జూధాన్ని అధికారులు అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి..



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లిలో సాగుతున్న మట్కా జూదం అనేక కుటుంబాలను రోడ్డున పడేస్తుంది. రోజు సుమారు ఐదు లక్షల రూపాయల విలువ మట్కాను ఏజెంట్లు నిర్వహిస్తున్నారు. మట్కా చీటీలు రాస్తున్నారు. నిరుద్యోగ యువకులు ఉపాధి కోసం ఏజెంట్ల అవతారం ఎత్తగా, సులువుగా డబ్బు సంపాదించాలన్న అత్యాశతో జూదరులు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. మట్కా జూదం కొనసాగుతున్న ప్రాంతాలను తెలిసిన పోలీసులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం ఆరోపణలున్నాయి. ప్రణాళిక బద్ధంగా ఈ జూదం మెట్ పల్లి పక్క మండలాల్లో జోరుగా నడుస్తుంది. మహారాష్ట్రకు చెందిన మట్కా జూదాన్ని ఇక్కడి ప్రభుత్వం నిషేధించింది. లోగడ గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించిన మట్కాను ఏజెంట్లు బహిరంగం చేశారు. మహారాష్ట్రకు దగ్గరగా ఉన్న మండలాల్లో మట్కా విచ్చలవిడిగా నడుస్తుంది స్థానికులను ఏజెంట్లుగా( బుకేలు) గా నియమించుకొని కమిషన్ల ప్రతిపాదనన మట్కా నెంబర్లు రాస్తున్నారు. పక్కనున్న ధర్మాబాద్, బిలోలి, నిజామాబాద్, జగిత్యాల ఇతరత్ర సెంటర్లలో మొదట డబ్బులు డిపాజిట్ చేసి వస్తున్నారు. గ్రామాల్లో నెంబర్లు రాసి వాటిని ఫోన్ ద్వారా

మిగతా 2లో..



## కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

**ప్రజా వ్యతిరేక బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి**
**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): ప్రజా వ్యతిరేక బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో మొదటి విడత పూర్తి కాగానే ప్రజానాడి భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఉందని తెలియగానే భారతదేశ ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ మాట్లాడే మాటలు గమనిస్తే ఈ రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన చట్ట ప్రకారమే మన నిధులను,విధులను తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిసి భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రి

మిగతా 2లో..




## 13 మంది అభ్యర్థుల
# నామినేషన్లు

**23 సెట్లు దాఖలు**
**ఎన్నికల రిటర్నింగ్, అధికారి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లోక్ సభ స్థానానికి 23 నామినేషన్లు బుధవారం దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్, అధికారి జిల్లా కలెక్టర్

మిగతా 2లో..

## సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు
# కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- నిబంధనల ప్రకారం నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియ
- ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు అవసరమైన బృందాలను సన్నద్దం చేయాలి
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు
- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా పక్కా చర్యలు
- పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –24: సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్. ఓ. కార్యాలయం బయట, లోపల గడియారం ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి

మిగతా 2లో..




## 13 మంది అభ్యర్థుల నామినేషన్లు

మొదటిపేజీ తరువాయి..

పమేలా సత్పతి పేర్కొన్నారు. 13 మంది అభ్యర్థులు, వారి తరఫున ప్రతిపాదకులు 23 నామినేషన్ పత్రాలను అందించారని తెలిపారు. ఈ మేరకు వారి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి తరఫున మంగ రామచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరఫున కరీంనగర్ సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్లు కనుమల్ల విజయ న్యాలకొండ అరుణ– రాఘవరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పిల్లి శ్రీలత– మహేష్, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. అదేవిధంగా వినోద్ కుమార్ తరఫున మూడవ సెట్ నామినేషన్ ను సుధగోని శ్రీనాథ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి దాఖలు చేశారు. బుధవారం కొత్తగా ఎనిమిది మంది నామినేషన్లు వేశారు. ఐదుగురు 2, 3 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి.1 జంగా అపర్ణ, ఇండిపెండెంట్ అభ్యర్థి, 2 వెలిచాల రేఖ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రెండు సెట్లు, 3. గద్ద సతీష్, ఇండిపెండెంట్ అభ్యర్థి, 4. అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 5. బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రెండు సెట్లు6. శివరాత్రి శ్రీనివాస్, నాలుగు సెట్లు ఇండిపెండెంట్ అభ్యర్థి, 7. వేముల విక్రం రెడ్డి, రెండు సెట్లు ఇండిపెండెంట్ అభ్యర్థి, 8. చీకోటి వరుణ్ కుమార్ గుప్తా, తెలుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాలుగు సెట్లు 9. గౌరీశెట్టి సురేష్ ఇండిపెండెంట్ అభ్యర్థి, 10. బరిగె గట్టయ్య యాదవ్, ఇండిపెండెంట్ అభ్యర్థి రెండు సెట్లు, సూరం చంద్రశేఖర్, ఇండిపెండెంట్ అభ్యర్థి రెండో సెట్, 12. పెద్దపల్లి శ్రావణ్, భారతీయ యువకుల దళం పార్టీ అభ్యర్థి రెండో సెట్ 13. గట్టు రాణా ప్రతాప్, సోషలిస్ట్ పార్టీ అభ్యర్థి రెండో సెట్ వేసినట్లు పేర్కొన్నారు.




# మెట్ పల్లిలో విచ్చలవిడిగా మట్కా జూదం

మొదటిపేజీ తరువాయి..

మహారాష్ట్రకు చేరవేస్తున్నారు. ముంబై ప్రధాన కేంద్రంగా కొనసాగే మట్కా జూదానికి ఆయువుపట్టు ఏజెంట్లే కావడంతో వీరిని ఆయా స్థాయిలలో నియమిస్తున్నారు. గ్రామాల ఏజెంట్లకు 10 శాతం కమిషన్లు ముట్ట చెబుతున్నారు. ఫోన్ల ద్వారా మట్కా నెంబర్లు చేరవేయడం ఒక పద్ధతి కాగా, ఏకంగా చీటీలు రాయడం మరో పద్ధతి. మెట్ పల్లి కోరుట్ల లోని మార్కెట్ ప్రాంతంలో అడ్వాన్స్ లేకుండా సాగుతుంది నెంబర్లు రాసే ఏజెంట్లు ఎవరనేది స్పష్టంగా తెలిసి కూడా అధికారులు చర్యలు తీసుకపోవడం విమర్శలు ఉన్నాయి. ఒక్కో అడ్డాలో రోజు లక్ష రూపాయల విలువ నెంబర్లు రాస్తున్నట్టు సమాచారం. ఆ లెక్కన నిత్యం ఐదు లక్షల రూపాయల మేరకు మట్కా ముమ్మరంగా కొనసాగుతుంది. సింగిల్ నెంబర్, ఓపెనింగ్ క్లోజ్ లో గెలిస్తే పదింతలు, రెండు నెంబర్లు కలిసే బ్రాకెట్, విజేతలకు రూపాయికి 80 రూపాయలు చొప్పున చెల్లింపులతో ఆకర్షిస్తున్నారు. మూడు నెంబర్ల పాన సొమ్ము మరి అధికంగా ఉంటుంది. తక్కువ సమయంలో ఎక్కువ సొమ్ము సంపాదించాలని ఆశతో జూదరులు వేలాది రూపాయలను పోగొట్టుకుంటున్నారు. ఒకేసారి లక్షాధికారులు కావాలని నష్టపోయిన డబ్బులు రాబట్టుకునే తలంపుతో ఆస్తులు అమ్ముకొని భార్యా పిల్లలను రోడ్డున పడేస్తున్నారు. కేవలం జూదరుల నెంబర్లు రాసినందుకే 10 శాతం కమిషన్ గా రోజుకు వందలాది రూపాయలు వస్తున్నందున మట్కా వైపు యువకులు మక్కువ చూపుతున్నారు. నెంబర్లు గెలిచే వ్యక్తులు తమకు లభించే సొమ్ములో కూడా 10 శాతాన్ని ఏజెంట్లకు అందిస్తున్నారు. మట్కా జూదంతో రోడ్డున పడుతున్న నిరుపేద కుటుంబాలు ఉదయం లేచిన నుండి రాత్రి వరకు మట్కా జూదం వైపు మొగ్గు చూపుతూ కొందరు వ్యక్తులు తమ ఇండ్లను నష్టపరుచుకుంటున్నారు. మట్కా జూదం ఆడే వారిని తమ భార్య పిల్లలు మట్కా జూదం జోలికి వెళ్లొద్దని ఎంత వేడుకున్నా మట్కా జధానికి బానిసలై కుటుంబాలను బజారు పాలన చేస్తున్నారు. ఏది ఏమైనా మట్కా జూదాన్ని అరికట్టవలసిన బాధ్యత అధికారులపైన ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పట్టణ శివారు ప్రాంతంలో జోరుగా కొనసాగుతున్న జూదం దంద మెట్ పల్లి పట్టణ శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు జూదమును ఆసరాగా చేసుకుని పట్టణంలో పేరు మోసిన వ్యక్తులు ఈ జూదాన్ని శివారు ప్రాంతంలో ఆడిస్తున్నట్లు సమాచారం. 500 నుండి లక్షల రూపాయల వరకు రమ్మీ ఆటలు ఆడిపిస్తున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా మామిడి తోటలు, మార్కెట్ యార్డులలో ఈ జూదం జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం. మట్కా జూధాన్ని అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి అడ్డు అదుపు లేకుండా మట్కా జూదం జోరుగా మెట్ పల్లి పట్టణంలో కొనసాగుతున్నందున మట్కా, జూదం ఆడే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఇల్లు గడవడం గగనమవుతుందని వారి ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు మట్కా, జూదం పై దృష్టి సారించి పట్టణంలో మట్కా జూధాన్ని అరికట్టి మట్కా జూదం ఆడే వారిని కఠినంగా శిక్షించి మట్కా జూధాన్ని దరిదాపులో కనిపించకుండా చేయాలని అధికారులను పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కరీంనగర్ పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

మొదటిపేజీ తరువాయి..

హోదాలో ఉన్నటువంటి వారు మొదటి దశ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రజలు నాడీ భారతీయ జనత వ్యతిరేకంగా ఉందని తెలిసిన తర్వాత బాగోద్వేగంతోని ధనాన్ని ఒకే వర్గానికి పంచుతారని చెప్పే మాటలు కానీ, తాళిబొట్లను కూడా అమ్ముతారని ఒక భావోద్వేగాన్ని ప్రజల్లో తీసుకుపోవడం చూస్తే నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదే, ఇండియా కూటమిదే అన్నారు. 10 సంవత్సరాల భాజపా ప్రజా వ్యతిరేక పాలన వాళ్లకు కనిపిస్తుంది కాబట్టే రెచ్చగొట్టే విధంగా వాళ్లు ప్రకటన చేయడం దేశంలోనే ప్రజలందరికీ ఒక భావోద్వేగంతో తీసుకుపోవాలని చూస్తున్నారన్నారు. గతంలో మతం పేరిట, పుల్వామా ఘటన పేరిట ఎన్నికలకు ముందే పాకిస్తాన్ కి వెళ్లి ఉగ్రవాదులను మట్టుపెట్టినమని ఒక భావోద్వేగాన్ని తీసుకొని అధికారంలోకి రావాలని రెండుసార్లు వారు సాధించారని కానీ మూడోసారి ప్రజలు వారి నిజస్వరూపాన్ని గమనించారన్నారు. తెలంగాణ భావోద్వేగం పేరిట బీఆర్ఎస్ పార్టీ ,రైతుబంధు, పెన్షన్ పేరిట రెండవసారి తెలంగాణలో గెలిచిన బిఆర్ఎస్ పార్టీ నిజస్వరూపాన్ని గత పది సంవత్సరాల పాలనను చూసి ఏ విధంగా అయితే ప్రజలు పక్కన పెట్టారో, దేశంలో కూడా బీజేపీ పార్టీని పక్కన పెడతారన్నారు. బిజెపి వారు ఏట నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఇవ్వలేదని, జన్ ధన్ ఖాతాల్లోకి 15 లక్షలు ఇస్తామని ఇవ్వలేరని, నిత్యవసర ధరల పెరుగుదలకు కారణమయ్యారన్నారు. ప్రశ్నించే వారిని తొక్కేస్తూ సుమారుగా 140 మంది ఎంపీలను బహిష్కరించిన బిజెపి పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి కాబట్టే వారు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్నారు. వారు మాట్లాడే మాటలను తప్పుపడుతూ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు కూడా చేశామన్నారు. ప్రజల్లో భావోద్వేగాన్ని నింపి ఓట్లు దండుకోవాలని చూస్తున్నా వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలందరూ కూడా ఇండియా కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారు కాబట్టి కరీంనగర్ లోక్సభలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి తోడ్పాటు అందించాలని అన్నారు. వేములవాడ పట్టణంలో నాన్ లోకల్ నాయకులు వచ్చి మార్నింగ్ వాక్ ల పేరిట బాగున్నారా అని మాట్లాడే మాటలను ప్రజలు గమనించాలని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పేద ప్రజల గురించి పట్టించుకోని వీరు, ఈ ప్రాంతంలోని దేవాలయానికి ఏటా 100 కోట్లు ఇస్తానని ఇవ్వని వీరు, ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం చేస్తామని చేయని వీరు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, మల్రిపల్లి రిజర్వాయర్, ఆశ రెడ్డిపల్లి ప్రాజెక్ట్, ఎర్ర చెరువు పటేల్ చెరువు, కలిగోట సూరమ్మ ప్రాజెక్ట్ ఇలా రైతులకు ఉపయోగపడే ఏ ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఈరోజు ఎన్నికల రాగానే ప్రజలు గుర్తుకు వచ్చి మార్నింగ్ వాకుల పేరిట వస్తున్నారని, ఎన్నికల రాగానే పెళ్లిలు పేరంటాలకు వచ్చే విల్లు మనకు కావాలా నియోజకవర్గ ప్రజలు ఆలోచించాలన్నారు. ప్రతి కార్యక్రమంలో, మీ కష్టసుఖాల్లో మీ వెంట ఉండే నాయకత్వాన్ని గమనించి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ కి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు దాడి మల్లేశం యాదవ్, అంబడి చందు యాదవ్, మేండే రాజు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరణ చేయాలని అన్నారు.నామినేషన్ స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటిలో ఉన్న అభ్యర్థుల వివరాలను హర్డ్,సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. పోటిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు,




సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపోందించి ఆ సమాచారం దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్దం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం అందేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితా రూపొందించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అందించాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణి పకడ్బందిగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమేషన్ ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, డి.పి.ఓ ఆశా లత , ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అడిషనర్ కలెక్టర్ పీ రాంబాబు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్, అమ్మక పేట్,ఇబ్రహీంపట్నం గ్రామలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం జగిత్యాల జిల్లా అడిషనర్ కలెక్టర్ పి. రాంబాబుపరిశీలించారు.ఈసందర్భంగా కొనుగో లు కేంద్ర నిర్వాకులకు తగు సూచనలు అందించారు. కేంద్రాలలో నీడ కోసం షెడ్ ఏర్పాటు చేయాలని, అలాగే తాగునీరు, ఓఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని, తగినన్ని తాలుపెను పత్రలు అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే తూర్పారబట్టిన ధాన్యాన్ని, నాణ్యత ప్రమాణాలకు అను గుణంగా ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపించాల న్నారు, అలాగే వర్షం నుండి ధాన్యం కుప్పలు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్,మండల వ్యవసాయఅధికారి దిపిక,ఉమపతి,నిజామెదిన్,ఎఇఒ నరేష్, సిఇఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

5

ఆర్యవైశ్యులను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నరసింగరావు...

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలోని చైతన్య నగర్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు బుధవారం ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి మైలారపు లింబాద్రి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్యవై శ్యులు నర్సింగ్ రావు ను శాలువతో సన్మానించిఅభినందిం చారు.ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు,సంఘ నాయకులు కోట కిరణ్,చిట్టి మెళ్ళి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు జెట్టి లింగం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ లో మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విధ్యర్థుల ప్రతిభ




మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ) : ఇంటర్మీడియట్ ఫలితాల్లో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ లో అత్యధిక మార్కులు సాధించి నటువంటి విద్యార్థులు ఎంపిసి సెకండ్ ఇయర్ లో ఎస్ .మధుశ్రీ -955,బైపీసి సెకండ్ ఇయర్ లో ఇ.సౌమ్య-911,సిఇసి సెకండ్ ఇయర్ లో ఎ.నిఖిత-873,ఎంపిసి ఫస్ట్ ఇయర్ లో ఎల్ .సాయి ప్రియ- 433,బైపీసి ఫస్ట్ ఇయర్ లో ఎ.నిఖిత 395, సిఇసి ఫస్ట్ ఇయర్ బి.అఖిల 410 లు మార్కులుసాదించారు.ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాల ప్రిన్సిపల్ దాసరి నవీన్ , ఉపాధ్యాయులు అభినందించారు .

### డాక్టర్ రఘును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 24 ( ప్రజా జ్యోతి ) : మెట్ పల్లి పట్టణంలో బుధవారం డాక్టర్ చిట్నేని రఘును కాంగ్రెస్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, న్యాయవాది ఆఫీస్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ చిట్నేని కిషన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# ఇంటర్ ఫలితాల్లో కాకతీయ విద్యార్థుల విజయ దుందుభి

- **పరీక్ష ఏదైనా విజేత కాకతీయనే..**
- **బైపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు**
- **సీఈసీ విభాగంలో డివిజన్ మొదటి స్థానం**
- **మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి మార్కులు**
- **తక్కువ ఫీజులు - ఎక్కువ మార్కులు**
- **సాధారణ విద్యార్థుల తో అసాధారణ ఫలితాలు**
- **విద్యార్థులను అభినందించిన కాకతీయ విద్యాసంస్థల అధినేత**




జమ్మికుంట, ఏప్రిల్24( ప్రజా జ్యోతి ): తెలంగాణ ఇంటర్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడి యట్ పరీక్ష ఫలితాలలో కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు కాకతీయ విద్యాసంస్థల అధినేత, చైర్మన్ అవిర్నేని సుధాకర్ రావు పేర్కొన్నారు...ఈ మేరకు జమ్మికుంట పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో విద్యార్థులను అభినందిం చారు...కళాశాలలో ప్రతిరోజు ప్రణాళికతో దిశానిర్దేశం చేయడం వలన, విద్యార్థుల నిరంతర సాధన వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.. కాకతీయ కళాశాలలో తక్కువ ఫీజులు ఎక్కువ మార్కులు ఉంటాయని, ఇంటర్ లో ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి సాధారణ విద్యార్థులను సైతం కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా మార్కులు సాధించి మండల కేంద్రంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం పట్ల విద్యార్థులను అధ్యాపకులను అభినందించారు.. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి పుష్పగుచ్చం అందించారు.. భవిష్య త్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థుల ను ఆశీర్వదించారు.. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ఫలితాలలో బైపిసి విభాగం నుండి సామ్రిన్ ముస్కాన్ 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం తో విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారు.. ఎంపీసీ విభాగం లో ఆఫిన్ సుల్తానా 470 మార్కుల గాను 465 మార్కులతో మండల్ ఫస్ట్ గా నిలిచిందని , సీఈసీ విభాగంలో సిరి చందన 500 మార్కులకు 484 మార్కులు సాధించి హుజురాబాద్ డివిజన్ స్థాయిలో మొదటి స్థానం సాధిం చారని తెలిపారు.. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో శ్రీవాణిదేవి 1000 మార్కులకు గాను 984 మార్కులు, బైపిసి విభాగంలో జైనాబ్ ఆఫ్రిన్ 1000 మార్కులకు గాను 989 మార్కులు, సీఈసీ విభాగంలో కోమల 1000 మార్కులకు గాను 947 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని విద్యార్థులను అభినందించారు.....ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జెర్రిపోతుల రవిబాబు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవ వేడుకలు

- **నిరుపేదలకు బట్టల పంపిణీ**
- **అనాథ పిల్లలకు నగదు బహుకరణ**
- **భక్తులకు మహా అన్నదానం**




జమ్మికుంట, ఏప్రిల్24( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 13వ ఆరాధన మహో త్సవాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేసుకున్నారు... ఈ కార్యక్ర మంలో సత్య సాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ మాట్లాడుతూ సమస్త మానవ జాతికి దైవం యొక్క ఏకత్వమును, మానవత్వము యొక్క సమ త్వమును చాటిచెప్పి, సర్వుల హృదయాలలో ఆధ్యాత్మిక జ్యోతిని వెలిగించిన మహిమాన్విత ప్రేమ మూర్తి మన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అని వారు కొనియా డారు..ఆరాధన మహోత్సవం సందర్భంగా భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి, జమ్మికుంట ఆధ్వర్యంలో ఉదయం ఓంకారం, సుప్రభాతం,నగర సంకీర్తన, రైల్వే స్టేషన్ వద్ద అల్పాహారం, బస్టాండ్ లో రాగి జావా వితరణ ఏర్పాటు చేశారు..అనంతరం రుద్ర పారాయణం,రుద్రాభిషేకం నిర్వహించారు..మధ్యాహ్నం ఎంపిక చేసిన నారాయణులకు అమృత కలశాలు, దుస్తుల పంపిణీ చేశారు..అన్నదాన కార్యక్రమము చేసి, కొత్తపల్లి లోని స్పందన అనాథ శరణాలయంలో వారి యొక్క నిర్వహణ ఖర్చుల నిమిత్తం సుమారు 13వేల రూపాయల నగదు అందజేశారు..సాయంత్రం భజన, సాంస్కృతిక కార్యక్రమాలు సంగీత విభావరి నిర్వహిం చారు.. అనంతరం భజన లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో స్వామి వారికి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం భక్తులకు అందించారు..ఆరాధన మహోత్సవ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

# ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన పేదింటి విద్యా కుసుమం

**రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన సిద్దార్థ్.**



జమ్మికుంట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ఇంటర్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో జమ్మికుంట పట్టణానికి చెందిన అనుముల సిద్దార్థ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అనుముల సిద్దార్థ్ ఎంపీసీ లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తన సత్తాను చాటారు. సిద్ధార్థ చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ప్రతి తరగతిలోనూ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించి విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువ చ్చాడు. సిద్దార్థ పదవ తరగతి జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలలో చదివి 10 జీపీఏ సాధించారు. సిద్దార్థ తండ్రి ప్రసాద్ కార్పెంటర్ గా పనిచేస్తూ ఉండగా తల్లి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఆయాగా పనిచేస్తూ సిద్దార్థ ను చదివిస్తు న్నారు. గత సంవత్సరం 10 వ తరగతి పరీక్షలో కూడా పది జీ పీ ఏ సాధించి మంచి పేరు తీసు కొచ్చిన సిద్దార్థ ను పాఠశాల యజమాన్యం అభినందిం చడమే కాకుండా ఇంటర్మీడియట్ చదువు కొరకు వరంగల్ లోని ఎస్ఆర్ కళాశాలకు పంపించి ఉచితంగా ఇంటర్మీడియట్ చదువుకోవడానికి అవకాశం కల్పించారు. చిన్నప్పటినుండి కష్టపడి చదువుపై మక్కువ ఉన్న సిద్దార్థ ఇంటర్ పరీక్షలోనూ తన సత్తా చాటి ఇటు కుటుంబ సభ్యుల కలను నిజం చేశాడు. ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ మొదటి నుంచి నన్ను వెన్నంటి ఉండి ప్రోత్సహించిన నా తల్లిదండ్రులు న్యూ మిలీనియం స్కూల్ అధ్యాపక బృందానికి జీవితాంతం రుణపడి ఉంటానని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని భవిష్యత్తులో కష్టపడి చదివి మరింత ఉన్నత స్థితికి చేరు కుంటానని సిద్దార్థ తెలిపారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ



బీరుపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): బీరుపూర్ గ్రామానికి చెందిన గత రెండు రోజుల క్రితం ఎస్టీ కాలనీలో బద్ది లింగయ్య గుడిసె అగ్నికి ఆహుతి కావడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. లింగయ్య నిరుపేద కుటుంబం కావడంతో భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ వారికి సమాచారం అందడంతో బుధవారం రోజున వంట సామగ్రి బోళ్ళు బియ్యం పప్పులు బట్టలు నిత్యావసర సరుకులు తదితర వస్తువు లతో పాటు 5500 రూపాయలు ఆర్థిక సహాయం కూడ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి అభయ హస్తం సంస్థ ప్రతినిధులు బీరుపూర్ మండల్ ఎంపీపీ మసర్తి రమేష్, గర్షకుర్తి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆది పెద్దమ్మ తల్లిని దర్శనం చేసుకున్న జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండల్ హన్మాజీపేట్ గ్రామంలో ఆది పెద్దమ్మ తల్లి జాతరలో జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పాల్గొని అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో జిల్లా ప్రజలందరికీ మంచి జరగాలని ప్రజలందరు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దామోదర్, మాజి ఉప సర్పంచ్ రాజనర్సయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కుటుంబ సభ్యుల వివాహానికి హాజరైన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



జమ్మికుంట,ఏప్రిల్24 (ప్రజా జ్యోతి): హైదరాబాద్ పట్టణంలోని ఎస్ ఎస్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోదరుడు పొన్నం రవి చంద్ర తనయుడు పొన్నం రాజీవ్ చంద్ర – అమ్రిత వివాహ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుల్లూరు సదానందం, పూదరి రేణుక– శివకుమార్ గౌడ్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కథలాపూర్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో కథలాపూర్ మోడల్ సూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గురువారం విడుదల చేసిన ఫలితాల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో 40శాతం, ద్వితీయ సంవత్సరంలో 60శాతం మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ టి.నరేష్ తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో ఏ.జి.బి ప్రియాంక 455, బైపీసీలో జి. వైష్ణవి 400, సీఈసీలో కే. సాత్విక 371 మార్కులు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో పి.సంజన 956, సీహెచ్. రిషిత 941, ఆర్.హర్షిత 934, బైపీసీలో బి.దివ్య 937, ఎం.సాత్విక 937, సీఈసీలో ఎం.మౌనిక 950 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తాటికొండ నరేష్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

సుల్తానాబాద్ ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి) పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహించకుండా నిత్యం చెత్తను తొలగించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు శాస్త్రి నగర్ లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ కాలనీవాసులు తమ కాలనీలకు వచ్చే చెత్త వాహనాలకు చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువల్లో పడవేయకుండా కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఎలాంటి రుగ్మతలు దరి చేరవని కాలనీలు చెత్త రహిత కాలనీలుగా మారి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు మున్సిపల్ సిబ్బంది నిత్యం కాలనీలలో రోడ్లపై చెత్త లేకుండా శుభ్రపరచాలని నిర్లక్ష్యం వయిస్తే సహించేది లేదని అన్నారు కమిషనర్ వెంట వార్డ్ ఆఫీసర్ నాగరాజు సానిటరీ సూపర్వైజర్ రాజు మున్సిపల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.









# కొండగట్టులో ముగిసిన చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు

మల్యాల, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో బుధవారం శ్రీ హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ముగిసాయి,తమ ఇష్ట దైవాన్ని దీక్షతో కొలిచి స్వామిని దర్శించుకుని దీక్షా స్వాములు భక్తులు తిరుగు ప్రయాణమయ్యారు,22 వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగిన ఉత్సవాల్లో సుమారు 2 లక్షల పైగా దీక్షా స్వాములు దర్శించుకున్నారు.వేసవికాలం ఎండ కారణంగా దీక్ష స్వాములు భక్తులు మధ్యాహ్న సేదతీరి సాయంత్రం 4 గంటల సమయం నుంచి కొండపైకి చేరుకొని బస చేసి ఉదయం 11 గంటల సమయం వరకు దర్శనానికి క్యూలైన్లో మాల విరమణ కేశఖండన కోనేరు ప్రసాదాల దగ్గర భక్తజన రద్దీ కొనసాగింది. ఈవో చంద్రశేఖర్ మాట్లాడుతూ కొండగట్టు ఆంజనేయ స్వామి కృపతో చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు 22 తేదీ సోమవారం నుండి 24వ తేదీ బుధవారం వరకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా విజయవంతమయ్యాయని జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు విజయవంతం అవ్వడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.దీక్ష స్వాములకు భక్తులకు ఇబ్బందులు కలవకుండా మాలవిరమణ కేశఖండన కోనేట్లో పుణ్యా స్నానాలు,ప్రసాదాల, చలివేంద్రాలు సానిటైజేషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇబ్బందులు కలగకుండా చూసామని.జిల్లా ఎస్పీ ఆదేశాలతో పోలీస్ శాఖ వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారని తెలిపారు.

# దేశంలోనే కూలీలకు ఉపాధికి బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీ

**నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డి**

బీరుపూర్ (సారంగాపూర్), ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి తదితర గ్రామాల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోని ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి పేద వాడికి ఉపాధి కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దేశంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కూలీలకు రోజు వారి వేతనం పెంచుతాం అని అన్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజులకు మించి పని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వారి



వేతనం 400 పెంచుతామని హామీ ఇచ్చారు. వేసవి కాలంలో ఉపాధి హామీ కూలీల బోనస్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పక్షపాతి అని ప్రజల సంక్షేమం కోసం పాటు పడే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలువాలని కోరారు. రాబోయే ఎంపీ ఎన్నికలు తనకు అండగ నిలువాలని తనకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను జీవన్ రెడ్డి అభ్యర్థించారు. అనంతరం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన సుధా నారాయణ కొడుకు గల్ఫ్ లో మరణించడంతో ఆయనను ఎమ్మెల్సీ పరామర్శించారు. ఆయన వెంట సారంగాపూర్ ఎంపీపీ కోల జమున, బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్, ఏలేటి నర్సింహారెడ్డి, పాంపర్తి లక్ష్మీ, మాజీ జడ్పీటిసి భూక్య సరళ, కొండ్ర రాంచందర్ రెడ్డి, చేరుపూరి శుభాష్, గుడిసె జితేందర్ యాదవ్, ఆడెపు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంపపు కోతలు పడ్డాయి

## ఏళ్ల నాటి చెట్లు కూలాయి



మంథని, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి) మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం ఆదివారం పేట నుంచి కాటారం మండలం వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి అడ్డుగా ఉన్న 70 ఏళ్ల నాటి చెట్లు రంపపు కోతలకు గురై నేల వాలిపోతున్నాయి. నాడు ముందుచూపుతో రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల దూరంలో నాటి పెంచిన చెట్లు ఆరు తరాలకు నీడనిచ్చాయి. అలాంటి తరువులు కళ్ళముందే నేల కూలుతుండడంతో ఆ తరం వృద్ధులు చేసేదేమీ లేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్ల అభివృద్ధి ముందు వృద్ధుల ఆవేదన అరణ్య రోదన అవుతున్నది.వాల్టా చట్టాలు రోడ్ల విస్తరణకు ఆటంకం కలిగించలేని పరిస్థితి.తిరిగి మళ్లీ మొక్కలు నాటితే తప్ప మరో 60 ఏళ్లకు ఈ తరహా చెట్లను ముందు తరాల వారు చూసే అవకాశం లేదు.ఆ దిశగా కూడా ప్రభుత్వాలు ముమ్మర ప్రయత్నాలు చేయవలసిన అవసరం ఉన్నది. ప్రకృతి సంపదను పచ్చదనాన్ని పెంచి పోషిస్తేనే స్వచ్ఛమైన ప్రాణవాయువు భవిష్యత్ తరాలకు అంది ఆరోగ్యంగా జీవిస్తారు. లేనిపక్షంలో రోడ్ల పక్కన నిలువ నీడలేని పరిస్థితి ఎదురవుతుంది. ఆనాటి సామ్రాట్ అశోక చక్రవర్తి ఆదర్శాలను అందిపుచ్చుకుంటే పచ్చదనం పరిఢవిల్లుతుంది.

# ప్రైవేటు ఆసుపత్రులలో సి సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

**డి.ఎం.అండ్ హెచ్.ఓ. ప్రమోద్ కుమార్**

**అనుమతి లేని ప్రైవేట్ ఆసుపత్రులపై కఠిన చర్యలు**

**లింగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ చట్టరీత్యా నేరం**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -24: ప్రైవేట్ ఆస్పత్రులలో సి సెక్షన్ ప్రసవాల సంఖ్య తగ్గించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లినికల్ ఎష్టాబ్లిషిమెంట్ యాక్ట్ ఎం.టి.పి యాక్ట్, పిసి&పి.ఎన్.డి.టి. యాక్ట్ ప్రకారం సి సెక్షన్ ప్రసవాలపై ప్రతి నెల కమీషనర్, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారుసమీక్ష నిర్వహిస్తున్నారని అన్నారు . నార్మల్ ప్రసవాలను ప్రోత్సహించాలని, సి-సెక్షన్ 50 శాతం కంటే తక్కువ తగ్గించాలని, సరియైన కారణం లేకుండా సి-సెక్షన్ చేసిన డాక్టర్ల పై చర్యలకు మెడికల్ కౌన్సిల్ కు సిఫారసు చేస్తామని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ఆల్లోపతి, ఆయుష్ సంబంధిత ఆసుపత్రులు, క్లీనిక్ లు రిజిష్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. రిజిష్ట్రేషన్, రిన్యూవల్ చేయించుకోని ఆసుపత్రులలో రెగ్యులర్ గా కాని, కన్సల్టెంట్ గా ఎవరైన డాక్టర్లు పనిచేస్తున్నట్లు తమ దృష్టికి వస్తే వారిపై చర్యలు తీసుకునే విధంగా మెడికల్ కౌన్సిల్ కు సిఫారస్ చేస్తామని అన్నారు. ఏదైనా స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ చేయడం, యంటి.పి. యాక్ట్ కు



విరుద్ధంగా గర్భస్రావాలు చేయడం లాంటివి చేయకూడదని, అలా చేయడం పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ , యం.టి.పి. యాక్ట్ ప్రకారం నేరం, వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయలు జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో రిజిష్టర్ కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్, 2డి ఎకో పరీక్షలు నిర్వహించడం పిసి&పి.ఎన్.డి.టి యాక్ట్ చట్ట ప్రకారం నేరమని, జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో కొంతమంది స్పెషలిస్ట్ డాక్టర్ (విజిటింగ్ డాక్టర్) జిల్లా సందర్శన సమయంలో అనధికారికంగా (అనుమతులకు విరుద్ధంగా) 2డి ఎకో పరీక్షలు నిర్వహిస్తున్నారని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చిందని, పోర్టబుల్ స్కానింగ్ మిషన్ అనుమతి లేకుండా ఒక ఆసుపత్రి నుండి మరొక ఆసుపత్రికి తీసుకొనిపోయి వినియోగించడం చట్ట ప్రకారం నేరమని, సంబంధిత ఆసుపత్రి పైన, ఉపయోగించిన వైద్యుని పైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, జిల్లా సందర్శనకు వచ్చు స్పెషలిస్టు డాకర్లు ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని లేనిచో పిసి అండ్ పి.ఎన్.డి.టి యాక్ట్ చట్టం క్లినికల్ ఎష్టాబ్లిషిమెంట్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజా ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతునవుతా

**కరీంనగర్ ఎంపీగా ఆశీర్వదించండి**
**సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం**
**నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత మొదలయింది**
**కాంగ్రెస్ అబద్ధపు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం**
**బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదు కొత్తలు తేలేదు**
**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్**
**వేములవాడ లో మార్నింగ్ కార్యక్రమానికి హాజరు**






వేములవాడ, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): అధికారంలోకి ఎలాగైనా రామని నోటికి ఏది వస్తే అది చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయలేక సీఎం రేవంత్ రెడ్డి మళ్లీ ప్రజలను మోసం చేసేందుకు దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్ల రాజకీయం చేస్తున్నారని, ఆరు గ్యారెంటీల పేరుతో అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై నాలుగు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణంలో మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాల పునాదులపై ఏర్పాటైందని ఆరు గ్యారెంటీలలో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేదని....డిసెంబర్ 9 న రైతు రుణమాఫీ చేస్తామని, ఇప్పుడు ఆగస్టు 15 వరకు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.రైతు భరోసా 15000, రైతు కూలీలకు 12000, మహిళలకు 2500, పెన్షన్ పెంపు 4000, ఉచిత సిలిండర్, హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందని పేర్కొన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం చేసి తమిళనాడు కు నీళ్లను తరలించే కుట్రలు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చి... గోదావరి బేసిన్ లో తెలంగాణ నీళ్ల వాటా ఎంతనో తేల్చాకనే మాట్లాడాలని అన్నారు.నదుల అనుసంధానంపై రాష్ట్ర ప్రభుత్వం నోరుమెదపడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరి ఎండకు ఎండి, వానకు తడిసిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని, అసలు ఇప్పుడు ఉన్న ధాన్యమే కొంటలేరని, ఇక క్వింటాలుకు 500ల భోనస్ ఎప్పుడిస్తారని రైతులు అంటున్నారని పేర్కొన్నారు.కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఇప్పటి వరకు ఎంపీ అభ్యర్థిని ప్రకటించలేదన్నారు. బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదుకొత్తలు తేలేదని, బండి సంజయ్ మతరాజకీయాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు. కానీ ఐదేళ్ల కాలంలో బండి సంజయ్ వేములవాడ రాజన్న గుడికి ఐదు కొత్తలు కూడా తీసుకురాలేదని అన్నారు. నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కొత్తపల్లి-మనోహరబాద్ వరకు రైల్వేలైన్ తెచ్చానని, మరో ఏడాదిలో వేములవాడ కు రైలు వస్తుందన్నారు. కొండగట్టు ఆలయం రాబోయే రోజుల్లో ఇంకా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 332 ఎకరాల ఫారెస్ట్ భూములను కొండగట్టు ఆలయానికి అప్పగించడం జరిగిందన్నారు. కరీంనగర్ 25 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం తీసుకొచ్చానని పేర్కొన్నారు. ఐదేళ్లలో అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తీసుకురాని బండి సంజయ్ ఇప్పుడు ప్రజలను ఎలా ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ఐదేళ్లలో బండి సంజయ్ ఒక్క నవోదయ పాఠశాల కూడా తీసుకురాలేదని దుయ్యబట్టారు. ప్రజా సమస్యలపై...తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాల కోసం ప్రశ్నించే గొంతునవుతాను... ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మేడ లక్ష్మీ నర్సింహారావు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మాజీ జడ్పీ చైర్మన్ తీగల రవిందర్ గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్లు గోలి మహేష్, నిమ్మశెట్టి విజయ్, రామచందర్, శంకర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు , గజనందరావు, ఈర్లపల్లి రాజు, శ్రీకాంత్ గౌడ్, రాంబాబు, క్రాంతి, భాస్కర్ రావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 24 ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని పెద్దపెల్లి ఆర్డిఓ గంగయ్య సిబ్బందికి సూచించారు మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ మల్యాల గంగారం గ్రామాల్లో గల పోలింగ్ కేంద్రాలను ఆయన బుధవారం రోజున పరిశీలించారు అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారురికార్డులను పరిశీలించారు ఆర్డీవో ను తహసిల్దార్ జాహిద్ పాషా బొకేంతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉదయశ్రీ జూనియర్ అసిస్టెంట్ రాజు వీఆర్ఏ దాసరి విష్ణు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో జేఏసీ తహసిల్దార్ కు వినతి

కాల్వ శ్రీరాంపూర్, ప్రజా జ్యోతిఏప్రిల్ 24 : ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలనిఆటో జేఏసీ ఆధ్వర్యంలోతహసిల్దార్ జహీద్ పాషకుబుధవారం రోజునవినతి పత్రం సమర్పించారుమహిళలకుఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి మేము వ్యతిరేకం కాదనిఆటోలనేజీవన వృత్తిగా ఎంచుకొని బ్రతికే మా బతుకులుప్రయాణికు లు రాక ఆర్థికంగా చితికిపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వినతిపత్రంలో ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కొక్క ఆటో డ్రైవర్ కు నెలకు 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా అందించిఆదుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## రుద్రంగి పోలీస్ స్టేషన్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



రుద్రంగి, ఏప్రిల్ 24 ప్రజా జ్యోతి: రుద్రంగి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గురువారం ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూకోట్స్ టీమ్లు 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని,విలేజ్ పోలీస్ అధికారులు తరచు తమకు కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ సమగ్ర సమాచారాన్ని సేకరించాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులంతా , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా పర్యటిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు..ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్ ,సిబ్బంది ఉన్నారు.

## కాగితాల కే పరిమితమైన కాంగ్రెస్ హామీలు

**రైతులను అరిగోస పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**
**పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పండి**
**బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



గోదావరిఖని, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) అధికార పార్టీ ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు.పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బుధవారం 8వ కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు, రుణమాఫీ, క్వింటల్ కు రూ.500 ల బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేయడంతో పాటు రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయని అధికార పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. తె లంగాణ ప్రభుత్వ హయంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేశామన్నారు. ఎంతో ముంది రైతులు ఆత్మహత్య చేసుకున్న కనీసం రైతుల కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం పరామర్శించ లేదని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ పార్టీ పోరాటంతోనే హామీలు సాధ్యమవుతాయని అన్నారు. పెద్దపల్లి అభ్యర్థిగా ఒక అవకాశం కల్పించాలని ఈశ్వర్ కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో సాన్వి డిఫెన్స్ అకాడమీ-జూనియర్ కళాశాల జయకేతనం





ప్రజాజ్యోతి,కరీంనగర్: బుధవారం ప్రకటించిన తెలంగాణా ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కరీంనగర్ రేకుర్తి సాన్వి డిఫెన్స్ అకాడమీ కళాశాల అత్యుత్తమ ఫలితాలు సాధించి డిఫెన్స్ ఉద్యోగం కొరకు శిక్షణ పొందే విద్యార్థులు కూడా అత్యుత్తమ మార్కులు సాధించగలరని నిరూపించారు.ద్వితీయ సంవత్సరం లో సాన్వి జూనియర్ కళాశాలకు చెందిన పొగాకు విశాల్ 985, దిడ్డి సాయి చరణ్ 979 విజ్ఞాన్ రెడ్డి 978, నస్పూరి ప్రసిదేర్ 976, లాడే అభిలాష్ 968,ఈశ్వర్ 959.ప్రథమ సంవత్సరం లో రాచకొండ రాజు, శివరాం గౌడ్, రాజకుమార్ మనిచరణ్ తేజ లు 464,458,457 మార్కులు సాధించారు.డిఫెన్స్ కోచింగ్ సంస్థల్లో మొదటి స్థానం లో నిలవడం పట్ల యాజమాన్యం హర్షం వెలిబుచ్చారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ఎర్రంశెట్టి మునిందర్, సిరిపురం ప్రసాద్ లు,అధ్యాపకులు అభినందించారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి బుధవారం 12 మంది 13 నామినేషన్లు దాఖలు

**ఆరు రోజులు కలుపుకొని 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్ లు దాఖలు**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -24: 02-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి బుధవారం 12 మంది 13 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా రాచర్ల రాజేశం (రెండవ సెట్), నీరటి శంకర్, నవీన్ నూకల (రెండవ సెట్), దుర్గం రాజ్ కుమార్ (రెండవ సెట్), కుర్మ మహేందర్, మోటం రవీందర్, బూడిద తిరుపతి, కాశీ సతీష్ కుమార్, చందనగిరి శ్రీనివాస్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఇరుగురాల భాగ్య లక్ష్మి, యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్ (రెండవ సెట్) తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను , బి.జే.పి పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ గొమాసె రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఆరు రోజులు కలుపుకొని 41 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నిక ల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో స్రవంతి విద్యార్థుల ప్రభంజనం



జమ్మికుంట,ఏప్రిల్24 (ప్రజా జ్యోతి ): ఇంటర్మిడియట్ బోర్డ్ బుధవారం ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో జమ్మికుంట పట్టణంలోని స్రవంతి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల చైర్మన్, కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు తెలిపారు.. విద్యార్థులకు క్రమ శిక్షణతో కూడిన విద్య ప్రణాళికతో స్టడీ అవర్స్ నిర్వహించి విద్యార్థులకు పరీక్షల కు సిద్ధం చేశామని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగం లో రావుల అనుదీప్ 470మార్కులకు గాను 463మార్కులు, సీఈసీ విభాగం లో మోటపోతుల శ్రీజన్ 500మార్కులకు గాను 464మార్కులు సాధించినట్లు కళాశాల చైర్మన్ డా. పుల్లూరి సంపత్ రావు తెలిపారు. వీరితో పాటు కళాశాలలో 64% ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నడిపెల్లి శ్రీనివాస్ రావు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల ను కళాశాల యాజమాన్యం స్వీట్స్ పంపిణీ చేసి, పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపకులు రహమాన్, దేవేందర్ రావు, కొండ విజయ్, రాజేందర్, విద్యాసాగర్, దొరబాబు,చందు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి పార్టీకి రాజీనామా చేసిన నియోజకవర్గ ఇంచార్జ్

**తనుగుల ఎంపీటీసీ వాసాల నిరోషా -రామస్వామి**



జమ్మికుంట , ఏప్రిల్24 (ప్రజా జ్యోతి ): బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేస్తున్నట్టు తనుగుల ఎంపీటీసీ వాసాల నిరోషా- రామస్వామి తెలిపారు.తనతో పాటు జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు మంద శివ శంకర్, మండల కమిటీ బాధ్యులందరూ రాజీనామా చేస్తు బిఎస్పీ పార్టీ రాష్ట్ర జిల్లా కమిటీకి మా యొక్క రాజీనామా లేఖలను పంపించమని ఒక ప్రకటన లో తెలిపారు..ఇక భవిష్యత్ కార్యాచరణ త్వరలో తెలుపుతాని వాసాల రామస్వామి అన్నారు.

# యూనిక్ ఎస్ ఎంసీఎస్ సంస్థ ఏజెంట్లపై కేసు నమోదు

**నష్టపోయిన వారు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయండి**
**ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల, ఎప్రిల్ 24, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సిరిసిల్ల పట్టణంలో యూనిక్ ఎస్ ఎంసీఎస్ అనే సంస్థలో విడతలు వారిగా డబ్బుల కట్టి టర్మ్ ముగిసిన తరువాత డబ్బులు చెల్లించకుండా కాల యాపన చేస్తున్న ఇద్దరు ఏజెంట్లపై ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. యూనిక్ ఎస్ ఎంసీఎస్ అనే సంస్థలో డబ్బులు కూడా పెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్ లలో త్వరగా పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ మెరకు బుధవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సునీల్ అనే వ్యక్తి యూనిక్ ఎస్ ఎంసీఎస్ సిరిసిల్లలో గల అనే ఓ సంస్థకు ఏజెంటుగా పనిచేస్తూ వెంకటాపూర్ గ్రామానికి చెందిన జక్కు లక్ష్మి భర్త నర్సింగం దగ్గర నెలకు రెండు వేల రూపాయల చొప్పున 49 నెలలు చెల్లిస్తే మీకు కిస్తీలు అయి పోయిన తరువాత రెండు సంవత్సరాలు పూర్తి కాగానే మీకు మీరు చెల్లించిన దానికి అదనంగా డబ్బులు వస్తాయని నమ్మబలికాడని, అదే గ్రామానికి చెందిన మరో మహిళ పొన్నం సరితను కూడా ఏజెంటుగా పెట్టుకుని అతను మాకు చెప్పినట్లే వెంకటాపూర్ గ్రామంతో పాటు అగ్రహారం, పోతిరెడ్డిపల్లి గ్రామాలలోని సుమారు 800 ల మందికి పైగా సభ్యులకు నచ్చజెప్పి ఈ సంస్థ లో చేర్పించారన్నారు. జక్కుల లక్ష్మి పాలసీ టర్మ్ తేది ఫిబ్రవరి 26 తో ముగియగా తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వుమని సునీల్ ని అడుగగా, అందుకు అతను స్పందించకపోగా తనకు ఏమీ తెలియదు కంపనీ వారికే సంబంధం ఉంటదని తెలిపారన్నారు. తాను కేవలం ఏజెంటుగా పని చేసానని, మీరు సిరిసిల్లలోని ఆఫీసుకు వెళ్లి అడగాలని చెప్పగా, వారు సిరిసిల్లలోని ఆఫీస్ కి వచ్చి అడుగగా అతను మీ ఏజెంటుకు సంబంధం ఉంటుందని, మాకు ఏమీ తెలియదు అంటూ వారు బెదిరించి పంపించగా, సునీల్, సరితా డబ్బులు వస్తాయని నమ్మబలికి మాతో నెలనెల డబ్బులు కట్టించుకొని టైం అయిపోయినా కానీ మాకు డబ్బులు చెల్లించకుండా తప్పించుకొని తిరుగుతూ మమ్ములను మోసం చేసారని ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో బాధితులు పిర్యాదు చేశారన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. యూనిక్ ఎస్ ఎంసీఎస్ అనే సంస్థలో డబ్బులు కూడపెట్టుకొని మోసపోయిన వారు సబంధిత పోలీస్ స్టేషన్ లో త్వరగా పిర్యాదు చేయాలన, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని,ప్రజలు తమ భవిష్యత్ అవసరాల కోసం అనుమతి లేని చిట్ ఫండ్ సంస్థలను నమ్మి, డబ్బులు కూడపెట్టుకుంటారని, అవసరానికి వారికి డబ్బులు ఇవ్వకుండా పరిమితులను ఉల్లంఘించిన లేదా గ్రూపు సభ్యులకు సకాలంలో డబ్బు చెల్లించక ఇబ్బందులకు గురి చేసే సంస్థల యాజమాన్యాలకు కఠినమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన ఫలితాలు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ -24: ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మెరుగైన ఫలితాలు సాధించాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 48.95 , ప్రైవేట్ జూనియర్ కళాశాలలు 43.36, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కళాశాలలో 60.6, ప్రైవేటు కళాశాలలో 44.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కమాన్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ఆర్. శ్రీనిధి జిల్లా టాపర్ గా నిలిచి 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించిందని, అదే విధంగా మొదటి సంవత్సరపు ఇంటర్ ఫలితాలలో గోదావరిఖని జూనియర్ కాలేజ్ కు చెందిన మునజ్జ అనే విద్యార్థిని 500 మార్కుల గాను 493 మార్కులు, మరో విద్యార్థిని కే.స్పూర్తి 486 మార్కులు సాధించారని అన్నారు . అలాగే మంథనిలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, ప్రథమ సంవత్సరంలో ఎంపిసి 470 మార్కులకు గాను సిహెచ్.సాహిత్య, ఆర్. వైష్ణవి లకు 441 మార్కులు, టి.సౌజన్య 430 మార్కులు, బైపిసి 440 మార్కులకు గాను బి.మనుష, ఎన్.హర్షిత, ఎం.లిపిక 432 మార్కులు, కే.గ్రెస్ 430 మార్కులు సాధించారని అన్నారు. ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో ఎంపిసిలో 1000 మార్కులకు గాను ఎన్.అక్షిత 972 మార్కులు, కె.లతా దేవి 935 మార్కులు, బైపిసిలో 1000 మార్కులకు గాను ఎం.డి సానియా 980 మార్కులు, నైనా అన్జుమ్ 975 మార్కులు సాధించారని ఆ ప్రకటనలో తెలిపారు.




# ఇంటర్ స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన జమ్మికుంట మట్టి బిడ్డ ప్రణీత్

**10వ తరగతి వరకు**
**కాకతీయ పాఠశాలలో విద్యాభ్యాసం**
**తల్లిదండ్రులు ఇద్దరు సిమెంట్ ఇటుక తయారీ పని**
**ప్రణీత్ ని అభినందించిన విద్యాభిమానులు**



జమ్మికుంట, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ ఇంటర్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో జమ్మికుంట పట్టణానికి చెందిన మన్నం విజయ-రమేష్ ల కుమారుడు మన్నం ప్రణీత్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి జమ్మికుంట కీర్తిని రాష్ట్ర స్థాయిలో వ్యాప్తి చేశాడు..ప్రణీత్ తల్లిదండ్రులు నిత్యం సిమెంట్ బ్రిక్స్ తయారీలో పని చేస్తూ జీవనం గటిస్తూ పిల్లలని ఎలాంటి కష్టం తెలియకుండా చదివించారు..ప్రణీత్ జమ్మికుంట పట్టణంలోని కాకతీయ పాఠశాలలో 1నుండి 10వరకు విద్యను అభ్యసించి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10/10 జిపిఎ సాధించి తల్లిదండ్రుల కలను సాకారం చేశాడు.... అనంతరం ఇంటర్మీడియట్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి తన సత్తా చాటారు. చిన్నప్పటినుండి తన తల్లిదండ్రుల కష్టాన్ని చూసినటువంటి ప్రణీత్ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలని అధిరోహించి తల్లిదండ్రులని బాగా చూసుకోవాలని తపనతో చిన్నప్పటినుండి కష్టపడి చదువుతూ ప్రతి తరగతిలోనూ మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాడు.. విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చాడు. జమ్మికుంట మండల కేంద్రం నుండి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన ప్రనితిని పలువురు విద్యాభిమానులు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఇంటర్ ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల విజయకేతనం



జమ్మికుంట , ఏప్రిల్24( ప్రజా జ్యోతి): ఇంటర్మీడియట్ బోర్డు వారు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో వీణవంక మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశరని ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు గోపాలరెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరంలో 82 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 72మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని అన్నారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 56 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా,52 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు..మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆలేఖ్య 443/470,బైపిసి విభాగం లో అక్షయ 429/440, సిఇసి విభాగంలో అక్షయ 437/500,ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఎంపీసీ విభాగంలో అభినయ్ 970/1000,బైపిసి విభాగంలో లక్ష్మి ప్రసన్న 908/1000,సిఇసి విభాగంలో అర్చన 891/1000, మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు గోపాల రెడ్డి అభినందించారు.

# ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది

**ఒట్టేసి దేవుడితో రాజకీయాలు చేసే మీరా బీజేపిని విమర్శించేది?**
**అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా.... నన్ను ఓడించేది?**
**57 ఏళ్లలో బాత్రూంలు కూడా కట్టివ్వకుండా ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన కాంగ్రెస్ మోదీని విమర్శించడమా?**
**పదేళ్లలో ప్రజలను రాచిరంపాన పెట్టిన కేసీఆర్ నీతి సూత్రాలు వల్లిస్తున్నడు**
**ప్రజా సమస్యలై పోరాడి ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినందుకు కేసీఆర్ నాపై కక్ష కట్టిండు**
**చేసిందే చెప్పే మహానాయకుడు నరేంద్రమోదీ**
**కరీంనగర్ ప్రజలు తలెత్తుకునేలా ప్రజా సమస్యలపై పోరాడిన చరిత్ర నాది**
**మరోసారి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించండి**
**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్**
**బండి సంజయ్ సమక్షంలో వందలాది మందితో బీజేపీలో చేరిన చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు**
**కాషాయ కండువా కప్పి సాదరంగా బీజేపీలోకి ఆహ్వానించిన బండి సంజయ్**





ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బాగంగా చొప్పదండిలో నిర్వహించిన కార్యక్రమంలో బండి సంజయ్ బీఆర్ ఎస్ ,కాంగ్రెస్ అభ్యర్థులపై నిప్పులు చెరిగారు. ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు.మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు.గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు.ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేక పోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. బుధవారం చొప్పదండి విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం మంద శ్రీరాం ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్ర మోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు. నరేంద్ర మోదీ హామీలివ్వకుండానే అధికారంలోకి వచ్చి ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారన్నారు. ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు. దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు.. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట... ఇదేం న్యాయం? ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తారట. ఎన్నికల్లోపే ఎందుకు చేయలేదు. పోనీ ఎన్నికల కోడ్ అయిపోగానే జూన్ 4న రుణమాఫీ చేయొచ్చు కదా.. ఎందుకు చేయరు? పార్లమెంట్ ఎన్నికలైపోంగనే స్థానిక సంస్థలు కూడా నిర్వహించి ఓట్లు దండుకున్నా.. రుణ మాఫీసహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేయాలని ప్రభుత్వం ప్లాన్ వేసింది. అందుకే ఈ కపట నాటకమాడుతూ దేవుడిమీద ఒట్టేసి రాజకీయం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలివ్వకపోతే... అవి నెరవేర్చేదాకా కొట్లాడే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. బోనస్ ఇచ్చేదాకా వెంటాడతాం. తాలు, తరుగు, తేమతో పని లేకుండా వడ్లు కొనాలంటే రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు అవుతాయి. వడ్లకు బోనస్ కోసం రూ.3,500 కోట్లు అవసరమవుతాయి.వీటినే ఖర్చు చేయలేనోళ్లు రుణమాఫీ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తానంటే నమ్మేదెవరు? వీటి కోసం కొట్లాడి కాంగ్రెస్ మెడలు వంచేదాకా పోరాడేది బీజేపీయే. కేసీఆర్ సర్కార్ మోసాలను ఎండగట్టి ఫాంహౌజ్ లో పడుకున్నోడిని ధర్నా చౌక్ కు గుంజుకొచ్చినా అనే అక్కసుతో నన్ను ఓడగొట్టాలని కుట్ర చేస్తున్నడు. అదే విధంగా 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని కాంగ్రెస్ ను నిలదీస్తుంటే... నన్ను ఓడించాలని బీఆర్ఎస్ తో కలిసి ఇక్కడున్న కాంగ్రెస్ నేతలు కుట్ర చేస్తున్నరు. నేనడుగుతున్నా... మహిళలకు నెలనెలా రూ.2,500లు బ్యాంకులో జమ చేస్తామన్నరు. ఎందుకు ఇవ్వలేదు? వృద్దులు, వితంతవులు, బీడీ కార్మికులకు పెన్షన్ ను 4 వేలకు పెంచి నెలనెలా ఇస్తామని ఎందుకివ్వలే? ఇండ్లు లేని వాళ్లందరికీ ఇంటిజాగాతోపాటు 5 లక్షల సాయమందిస్తామని ఇంతవరకు ఒక్కరికైనా ఇచ్చారా? రైతులకు, కౌలు రైతులకు,రైతు భరోసా కింద 15 వేల ఆర్దిక సాయం, రైతు కూలీలకు 12 వేల సాయమందిస్తామన్నారు. రైతులు అల్లాడుతున్నా ఎందకు బోనస్ ఇవ్వలేదు? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇచ్చి చదువుపై భారం పడకుండా చూస్తామన్నారు. ఒక్కరంటే ఒక్క విద్యార్థికైనా భరోసా కార్డు ఇచ్చారా?రైతులకు 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తాం.వడ్లు,మిర్చి, మొక్కజొన్న, మిర్చి, పసుపు సహా పంటలకు క్వింటాలుకు 500 చొప్పన బోనస్ ఇస్తామన్నరు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్దతు ధర ఇచ్చి వడ్లను కొనుగోలు చేస్తామన్నరు. వడ్ల కల్లాల వద్ద రైతులు అల్లాడుతున్నరు. ఎంతమందికి బోనస్ ఇచ్చారు? ఎంత మంది వద్ద తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా వడ్లు కొన్నారు? బీఆర్ఎస్ హయాంలో మూసివేసిన 6 వేల స్కూళ్లను తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్ని స్కూళ్లు తెరిపించారు?స్థానిక సంస్థలకు పూర్తి స్థాయిలో నిధులు, విధులు అప్పగిస్తామన్నారు. ఎన్ని నిధులిచ్చారు? మోదీ బాత్రూంలే కాదు.. అన్ని కట్టించిండు. మోదీ ఇండ్ల కోసం నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. పంచాయతీలకు వేల కోట్ల నిధులిస్తే కేసీఆర్ దారి మళ్లించిండు. గరీబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా బియ్యం ఇస్తుంటే కేసీఆర్ బొమ్మలు పెట్టుకున్నరు... ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కేసీఆర్ రాచిరంపాన పెట్టిండు. మోదీని విమర్శిస్తున్న ఇక్కడున్న కాంగ్రెస్ నేత(పొన్నంను ఉద్దేశించి) ఆనాడు ఎందుకు కేసీఆర్ పై కొట్లాడలేదు? ప్రజలు ఆనాడు అల్లాడుతుంటే ఈ నేత యాడ పడుకున్నడు? మోదీ చేసిన అభివృద్ధి పనులన్నీ ఆ నాయకుడికి కన్పించడం లేదు. మోదీ బాత్రూంలు కడితే ఓట్లేస్తరా? అని చులకన ఆ నేతను అడుగుతున్నా... 57 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ బాత్రూంలు కూడా కట్టియ్యకుండా మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే... మోదీగారు అందరికీ బాత్రూంలు కట్టించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన మహా నాయకుడు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు. ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది.

## సరిహద్దు చెక్ పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**జిల్లాలో 65,99,900 నగదు స్వాధీనం**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**మానాల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన**

సిరిసిల్ల, ఏప్రిల్ 24, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల సందర్భంగా రుద్రంగి పోలీస్ స్టేషన్ మానాల క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ బుధవారం ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు. వాహనాలను తనిఖీలు చేసి, వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు జిల్లాలో 65,99,900 రూపాయలు స్వాధీనం చేసుకోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.




## ప్రతి రైతు సేంద్రీయ వ్యవసాయానికి అలవాటు పడాలి



కలెక్టర్ యాష్మిన్ భాషా



రాయికల్, ఏప్రిల్ 24 (ప్రజాజ్యోతి): రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రైతు ఉత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆఫీస్ ను జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరూ సేంద్రియ వ్యవసాయానికి అలవాటు పడాలని ప్రతి రైతు కూరగాయలు మార్కెట్ కి వెళ్లి కొనుక్కోకుండ రైతులు స్వయంగా పండించుకోవాలని సూచించారు. సంఘంలోని డైరెక్టర్లు మంచి పంటలు పండించి ఇతర రైతులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాన్ని అభివృద్ధి బాటలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాణి, రాయికల్ మండల తహసిల్దార్ అబ్దుల్ ఖయ్యూం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య, పొలాస ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అల్లీపూర్ దత్తత గ్రామ ఇంచార్జ్ డాక్టర్ డిఏ రజినీదేవి, నాబార్డ్ అధికారులు, అల్లీపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ జయంతి, రైతు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు అత్తినేని శంకర్, డైరెక్టర్లు, అల్లీపూర్ చుట్టు పక్కల గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## స్టేట్ ర్యాంకులతో తాటిపెల్లి బాలికల గురుకుల విద్యార్థినిల ప్రతిభ

మల్యాల, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) ఇంటర్ 2024 మొదటి సంవత్సరం రెండో సంవత్సరం ఏప్రిల్ 24 బుధవారం రోజున విడుదలైన పరీక్ష ఫలితాలలో మల్యాల మండలం తాటిపెల్లి బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులతో ప్రతిభను చాటారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ కే సాహిత్య 467, బైపీసీ విభాగంలో స్టేట్ 2 ర్యాంక్ వి అక్షర 436 మార్కులు,కే రిషిత 436 మార్కులు,కే గాయత్రి 436,ఎ మీనాక్షి 436 మార్కులు ఎంపీసీలో స్టేట్ నాలుగవ ర్యాంక్ కె సాత్విక 465 మార్కులు,ఎస్ దీపిక 465 మార్కులు, ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో స్టేట్ సెకండ్ 2 ర్యాంక్ టి అశ్విత 990 మార్కులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో స్టేట్ 4 ర్యాంక్ కే కళ్యాణి 990, స్టేట్ 5 ర్యాంక్ ఏం హాసిని 987 మార్కులతో ప్రైవేటుకు దీటుగా స్టేట్ ర్యాంకులు సాధించి ప్రతిభను చాటారు. రాష్ట్ర ర్యాంక్ సాధించడం పట్ల ప్రిన్సిపల్ శ్రీనివాస్,విద్యార్థినిల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి సోదరుడి కుమారుడి వివాహ వేడుకల్లో కవ్వంపల్లి, వొడితల ప్రణవ్



హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సోదరుడు పొన్నం రవిచంద్ర కుమారుడి వివాహం బుధవారం జరుగగా వివాహ వేడకలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్, కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఓడేడు బ్రిడ్జి కుప్పకూలడంపై ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయి

మంథని, ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన మర్డర్లు చేసి తిరుగుతున్నారంటూ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతో పాటు భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మహిళలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దీంతో కమాన్ పూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీ దాదాపుగా ఖాళీ అయింది.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయమైందని ఆరోపించారు. ఆ డబ్బులతో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు. ఓడేడ్ బ్రిడ్జి గాలికి కూలిపోయిందని ఓడేడు బ్రిడ్జి నిర్మాణం పైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్ లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమని హెచ్చరించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని వ్యవస్థలు,వ్యవస్థలుగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.అనంతరం ఛత్రపతి శివాజీ శివసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబలి కేంద్రాన్ని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.

# మున్సిపల్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి అక్రమ ఆస్తులపై మొదలైన విచారణ

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ ను ఆశ్రయించిన మున్సిపల్ ఉద్యోగి బాధితులు. విచారణ చేపడితే మరిన్ని అక్రమాలు బయటికి**



జమ్మికుంట,ఏప్రిల్ 24( ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న ఒక వ్యక్తి మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒక రైతు భూమి తో పాటు పట్టణానికి చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగి నివేషణ స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకొని వారిని ముప్పు తిప్పలు పెడుతుండడంతో ఆ మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగిపై కరీంనగర్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బాధితులు. వివరాల్లోకి వెళితే మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పిట్టల సురేష్ అనే రైతు ఆబాది జమ్మికుంట రోడ్డు లోని తన వ్యవసాయ భూమిని అక్రమంగా తనకు తెలియకుండానే మున్సిపాలిటీలో పని చేస్తున్న ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి కొంతమంది అవినీతి అధికారుల అండదండతో అక్రమ పట్టా చేయించుకోవడానికి రంగం సిద్ధం చేసుకుని పహనిలో ఎక్కించుకొని రైతు సురేష్ ను గత కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ తన భూమిని తానకు ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఎన్నిసార్లు అడిగినా స్పందించకపోవడంతో విసుగు చెందిన సురేష్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ని కలిసి తన సమస్యను వివరించగా స్పందించిన సీపీ ఆ భూమిపై విచారణకు ఆదేశించారు. అది విచారణ కొనసాగుతుండగానే జమ్మికుంట పట్టణానికి చెందిన సట్ల రమేష్ అనే వ్యక్తి కి సంబంధించిన నివేషణ స్థలాన్ని ఇదే ఔట్సోర్సింగ్ ఉద్యోగి అక్రమంగా కబ్జా చేసుకుని ఇంటిని కూడా నిర్మించుకున్నాడని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న తనకున్న పలుకుబడితో అతను ఇంటి నిర్మాణాన్ని చేపట్టి తనని ఇబ్బందులకు గురి చేశాడని తనకు న్యాయం చేయాలని సట్ల రమేష్ కరీంనగర్ సిపిని ఆశ్రయించగా ఈ విషయంపై స్పందించిన సిపి వెంటనే సట్ల రమేష్ వద్ద ఉన్న ఆధారాలను తీసుకొని మున్సిపల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగి పై విచారణకు ఆదేశించారు. సట్ల రమేష్ తన నివేషణ స్థలం కోసం కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకున్నప్పటికీ ఆ ఆర్డర్ ను సైతం లెక్కచేయకుండా స్థానిక అధికారుల అండదండలతో అప్పటి రాజకీయ నాయకుల పలుకుబడితో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని తన అన్యాయం చేశారని గతంలోని ఆయన ఫిర్యాదు చేసినప్పటికీ అప్పటి అధికారులు ఎవరూ స్పందించలేదని అందుకే కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి ని సంప్రదించి న్యాయం చేయాలని కోరగా ఈ విషయంపై ఉన్నతాధికారులతో విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఇలా ప్రైవేటు వ్యక్తుల భూములే కాకుండా పట్టణంలోని చాలా చోట్ల ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని తనకున్న పలుకుబడితో మున్సిపల్ కార్యాలయం నుండి ఇంటి నెంబర్లను తీసుకొని లక్షల రూపాయల విలువైన భూమిని అమ్ముకున్నట్లు స్థానికంగా జోరుగా చర్చ జరుగుతుంది. ఈ ఉద్యోగిపై ఉన్నత అధికారులు విచారణ చేపడితే విస్తుపోయే నిజాలు మరిన్ని బయటపడతాయని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి భూ అక్రమదారులపై కరీంనగర్ సిపి స్పందిస్తున్న విధానానికి బాధితులు చేతులెత్తి మొక్కుతున్నారు. ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి పై అవినీతి ఆరోపణలు బాగానే ఉన్నాయని తాను ఒక నియంత లా వ్యవహరిస్తూ కోట్లాది రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు స్థానికంగా చర్చ జరుగుతుంది. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపితే మరిన్ని నిజాలతో పాటు ప్రభుత్వ భూములను కూడా కాపాడిన వారు అవుతారని ప్రజలు అంటున్నారు.

# పకడ్బందీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం, దొంగతుర్తి లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 24: ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ ధర్మారం మండల కేంద్రంలో, దొంగతుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన

# రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం




గంభీరావుపేట ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలో గంభీరావుపేట సామాజిక కార్యకర్త మహమ్మద్ హమీద్ వారి తండ్రి స్వర్గీయ మహమ్మద్ ముస్తఫా కమల్ పాషా జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి చలివేంద్రాన్ని పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా మృత్యుంజయ మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం తన జీవితకాలంలో ఎప్పుడు చూడలేదని భగభగ మండుతున్న భానుడిని చూస్తే బయటకు రాని పరిస్థితి ఇటువంటి పరిస్థితుల్లో గంభీరావుపేట ప్రయాణ ప్రాంగణం లో ప్రయాణికుల మరియు గంభీరావుపేట గ్రామ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం నిజంగా అభినందనీయమని ఇటువంటి సామాజిక కార్యక్రమాలలో యువత ముందు ఉండాలని స్వర్గీయ ముస్తఫా కమల్ పాషా గారు ప్రభుత్వ ప్రధానాచార్యులుగా వివిధ పాఠశాలల్లో పనిచేసి చాలామంది విద్యార్థులను తీర్చిదిద్ది ఈ సమాజానికి బహుమతిగా ఇచ్చారని అటువంటి మహనుభావుని తనయుడిగా ఈరోజు హమీద్ ఇటువంటి కార్యక్రమం చేపట్టడం బహుశా వారి తండ్రిగారు ఇచ్చిన విద్యగా అభివర్ణించారు హమీద్ లాంటి యువకులు ఈ సమాజానికి ఆదర్శవంతులు అని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో చలివేంద్ర నిర్వాహకులు మొహమ్మద్ హమీద్ పట్టణ శాఖ అధ్యక్షుడు పాప గారి రాజు మండల ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేషాల ఎంకటి గంజాడపు శంకర్ మల్యాల రాజేశ్వర్ గోపగారి లక్ష్మీనారాయణ గుడికాడ బాలయ్య సయ్యద్ సుభానుల్లా జంగం రాజు శనిగరపు శంకర్ కొక్కు రాజాం బంగ్లా రాజు అవినాష్ చందు గౌడ్ శివ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

